## సింహవాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు...

-కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**కొడంగల్, మార్చి 28, ప్రభాతవార్త:** స్థానిక శ్రీమహాలక్ష్మీవేంకటేశ్వరస్వామి 45వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లోభాగంగా రోజుకోవాహనంపై శ్రీనివాసుడు ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. శుక్రవారం సింహవాహనంపై ఆలయం నుంచి జాతర స్థలం వరకు ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. రాత్రివేళలో వ్యాళివాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన స్వామివారి ఉయ్యాలసేవ తదితరకార్యక్రమాలకు కొడంగల్ పట్టణంతోపాటు పరిసరగ్రామాలప్రజలు అధికసంఖ్యలోతరలివచ్చి స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రతిరోజు ఉదయం నుంచి స్వామివారి సుప్రభాతంతో మొదలుకొని స్వామివారి విశేష అలంకరణలతో అభిషేకం తదితర ప్రత్యేకపూజలతో సాయంత్రంవేళ తిరుపతిలోమాదిరిగానే వివిధవాహనాలపై స్వామివారి ఊరేగింపుకొనసాగుతుంది. బ్రహ్మోత్సవాలనుటిటిడి ఆలయవైఖానస ఆగమశాస్త్రంప్రకారం టిటిడిఅర్చకులు బాలాజీ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించడం విశేషం.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఉపకారవేతనాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

-మేడ్చల్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రభాతవార్త:** 2024-2025 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాలు పొందటానికి దరఖాస్తుల నమోదుకు మే 31వ తేదీవరకు గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించినట్లు మేడ్చల్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్ పేర్కొనటం జరిగింది.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీవిద్యార్థులు ఉపకారవేతనాల నమోదుకు ఫ్రెషర్స్, రెన్యువల్స్‌కు దరఖాస్తులు చేసుకోవటం కోసం మే 31వ తేదీ వరకు గడువును ప్రభుత్వం పొడిగించినట్లు ఆయన తెలిపారు. అర్హతగల విద్యార్థినీవిద్యార్థులు టిజిఇపిఎఎస్ఎస్.సిజిజి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్ నందు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. సంబంధిత ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం, ప్రిన్సిపల్స్ తమ కళాశాలయందలి అర్హతగల(ఎస్సీ) విద్యార్థులందరిని పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తులు చేసుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షపదవికి టి.ఆచారి ప్రయత్నాలు

-మద్దతు కొరకు ఢిల్లీలో కేంద్రమంత్రి బండిసంజయ్‌తో భేటీ



ఫోటోరైటప్.ఏజిఎల్1. కేంద్రమంత్రి బండిసంజయ్‌ను కలిసిన టి.ఆచారి

**ఆమనగల్లు, మార్చి28, ప్రభాతవార్త:**

తెలంగాణరాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవిని దక్కించుకునేందుకు ఆపార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి తన ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తున్నారు. పార్టీ కీలకనేతల మద్దతు కూడబెట్టేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే సంఘ్ పరివార్ మద్దతు పొందడంలో సఫలీకృతమైన ఆచారి, బిజెపి జాతీయ, రాష్ట్ర కీలకనాయకుల మద్దతు కూడబెట్టేందుకు ఢిల్లీస్థాయిలో ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులోభాగంగానే శుక్రవారం ఆచారి ఢిల్లీకివెళ్ళి కేంద్రహోంశాఖ సహాయమంత్రి, తెలంగాణ బిజెపి కీలకనేత బండిసంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని తన అభిలాషను వ్యక్తం చేసినట్లు తెలిసింది. 40ఏళ్ళ నుండి పార్టీ సిద్ధాంతాలకులోబడి పనిచేశానని, శాయశక్తులా పార్టీబలోపేతానికి అహర్నిశలు కృషి చేసినట్లు బండి సంజయ్‌కు వివరించినట్లు తెలిపారు. అందరి మద్దతుతో రాష్ట్ర అధ్యక్ష పదవి లభిస్తే తప్పకుండా పార్టీని మరింత ముందుకు తీసుకుపోతానని ఆచారి కేంద్రమంత్రిని కోరినట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. కాగా తెలంగాణరాష్ట్ర అధ్యక్షపదవికి రాష్ట్ర సీనియర్ నాయకుడు తల్లోజు ఆచారిని నియమించాలని సంఘ్‌పరివార్ బిజెపిని కోరుతూ లేఖరాసినట్లు వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం పాఠకులకు విదితమే.

## స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల స్వీకరణ

-డిఎండబ్ల్యూఓ హ నుమంతరావు

**వికారాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:**

రాజీవ్ యువవికాస పథకము ద్వారా స్వయం ఉపాధిపథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని డిఎండబ్ల్యూఓ హనుమంతరావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా మైనారిటీలు అనగా ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జై నులు, పార్శీల కొరకు అర్హులైన అభ్యర్థులు ఓబిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా ఏప్రిల్ 5వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వ్యవసాయ పథకాలకు 21-55 సంవత్సరాలు (జూలై 1 నాటికి), వ్యవసాయ, సంబంధిత రంగాలకు 21 నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.1.50 లక్ష లోపు, పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.2లక్షలు ఆదాయం మించకుండా ఉండాలని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత జారీచేసిన కుల ధ్రువీకరణ పత్రము కలిగి ఉండాలని తెలిపారు. రవాణాపథకాలకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వ్యవసాయ పథకాలకు పట్టాదార్ పాస్‌బుక్ ఉండాలని తెలిపారు. దివ్యాంగులకు సదరం ధ్రువపత్రం కలిగి ఉండాలని అన్నారు. మొత్తం లక్ష్యంలో మహిళలకు కనీసం 25శాతం, అదేవిధంగా ఒంటరి, వితంతువులు, వికలాంగులు కనీసం 5శాతం అర్హులని తెలిపారు. తెలంగాణ ఉద్యమవీరులు, ఎస్సీ ఉపవర్గ ఉద్యమాల్లో త్యాగంచేసిన వారి కుటుంబాలు, స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారు ఓబిఎంఎంఎస్ పోర్టల్లో నమోదు చేసుకొని అట్టి ఫారంను డౌన్లోడ్ చేసుకొని తెలుపబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలనితెలిపారు. గ్రామీణప్రాంతా లకు చెందినవారు మండలప్రజాపరిషత్ కార్యాలయంలో సమర్పించాలని, పట్టణప్రాంతాలకుచెందినవారు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని ఆయన పేర్కొన్నారు.

## రైతు ఋణమాఫీ అమలుచేయకుంటే బిజెపి ఆందోళన



సొసైటీ ఎండితో చర్చిస్తున్న బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, మార్చి 28, ప్రభాతవార్త:**

రైతులకు ఋణమాఫీ అమలు చేయకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ రైతు సేవాసహకారసంఘంలో శు క్రవారం సొసైటీ ఎండి రాహుల్‌రాజ్‌తో బిజెపి నాయకులు మాట్లాడి రైతు ఋణమాఫీ ప్రక్రియ ప్రగతిని తెలుసుకున్నారు. మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ జిల్లాల పోచిరెడ్డిలు ఋణమాఫీపై ఆరాతీశారు. మేడ్చల్ నియోజకవర్గంలో 32వేలమంది రైతులకు గాను 7వేల మందికి మాత్రమే ఋణమాఫీ అయ్యిందని మిగతా 25వేలమంది రైతులు మాఫీకోసం నిరీక్షిస్తున్నారని పేర్కొన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, అధికార కాంగ్రెస్‌పార్టీ నేతల అసమర్థత కారణంగా సొసైటీలో రైతులకు ఋణమాఫీ చేయడంలో జాప్యం జరుగుతుందని విమర్శించారు. రైతులకు కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు సంపూర్ణ ఋణమాఫీ చేయాలని వారు డిమాండ్‌చేశారు. ఋణమాఫీ జరగకపోవడంతో పంట ఋణాలు రీషెడ్యూల్ కాకుండా పెట్టుబడికి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఋణమాఫీ చేయకుంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

## పార్టీ బలోపేతానికి సమన్వయంతో కృషి చేయాలి



ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

**ఘట్‌కేసర్, మార్చి 28, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో మహిళా విభాగానికి ప్రాధాన్యత పెంచాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. టిపిసిసి పిలుపుమేరకు మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ సూచనతో ఘట్‌కేసర్‌లోని నారాయణ మినీ ఫంక్షన్‌హాలులో శుక్రవారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ అధ్యక్షతన 'జైబాపు జైబీమ్ జైసంవిధాన్' అనే నినాదంతో చేపట్టనున్న ప్రచారకార్యాచరణ సమావేశంలో పావని ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడుతూ మున్సిపల్‌లోపార్టీపటిష్టతకోసం నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో మత్స్యశాఖ జిల్లాడైరెక్టర్ మెడబోయినవెంకటేశ్, కీసర గుట్టడైరక్టర్ సామలఅమరేందర్, సహకారసంఘండైరెక్టర్ కొమిరెడ్డిఉదయ్‌కుమార్‌రెడ్డి,ఆర్‌బిఎస్ మాజీసమన్వయకర్త కొంతంఅంజిరెడ్డి,మాజీకౌన్సి లర్‌కడుపొల్లమల్లేశ్,మున్సిపల్‌పార్టీ ప్రధానకార్యదర్శి బర్లరాధాకృష్ణముదిరాజ్,ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజ్‌ముదిరాజ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, డిసిసికార్యదర్శి ఉల్లి అంజనేయులుయాదవ్, జిల్లా ఎస్‌సీసెల్‌కన్వీనర్ మేకల దాసు, ఎం ఆర్‌పిఎస్ రాష్ట్రనాయకులు మీసాలమల్లేశ్,మాజీవార్డుసభ్యులు మామిండ్లచిత్తారియాదవ్, గడీల సంజీవరెడ్డి, విబి.వెంకటనారాయణ,ఎండి.రహిముద్దిన్,మెట్టు రమేశ్,బొక్క సంజీవరెడ్డి, ఎస్‌సీసెల్ అధ్యక్షులు మోత్కుపల్లిశ్రీనివాస్,సేవాదల్‌అధ్యక్షులు రాజారత్నం,కవాడి మాధవరెడ్డి, కట్కూరి నర్సి ంగ్‌రావు, కేశవపట్నం అంజనేయులు,ఎం.గణేశ్,దంతూరి గోపాల్‌గౌడ్,కడుపొల్ల రాజు,చంద్రమోహన్,సల్మాన్‌రాజ్,సాయి,శివబాలకృష్ణ,మధు,నర్సి ంహ్మ,రాజు పాల్గొన్నారు.

# నేడు కొడంగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన

-శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హాజరు
-ముస్లింలకు ఇఫ్తార్‌విందుకు హాజరు
-సిఎం ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ



దేవాలయంలో సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి

**కొడంగల్, మార్చి 28, ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శనివారం కొడంగల్‌లో పర్యటించనున్నారు.పేదల తిరుపతిగా ప్రసిద్ధిచెందిన కొడంగల్ దేవాలయ 45వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డితోకలిసి ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం కొడంగల్ నియోజకవర్గంలో శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈసందర్భంగా నిరంతర విద్యుత్‌సరఫరా, మూడు హెల్త్‌క్యాంపులు, రెండు అంబులెన్స్‌లు, వైద్యసౌకర్యాలు అన్నింటిని ఏర్పాటుచేయాలనిఅధికారులకు సూచించారు. దేవాలయ ఆవరణలో శానిటేషన్, బారికేడ్స్, పూర్తి ఏర్పాట్లుచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి సంబంధిత అధికారులు పలుసూచనలు, సలహాలుయిచ్చారు. శనివారం రాష్ట్రముఖ్యమంత్రి రానున్ననేపథ్యంలోపూర్తిస్థాయిలో ఏర్పాటుచేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లుచేపడుతూ పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరవిద్యుత్ సరఫరా ఉండాలన్నారు. శానిటేషన్ విస్తృతంగా చేపట్టిబ్లీచింగ్‌చేయించాలని మున్సిపల్‌కమిషనర్‌కు ఆదేశించారు. ముందుజాగ్రత్తగా ఫైర్ ఇంజన్‌ను ఏర్పాటుచేయాలని అన్నారు. తర్వాత రాఘవేంద్ర గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో సాయంత్రం ఇఫ్తార్‌విందులో రాష్ట్రముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ఈసందర్భంగా ఫంక్షన్‌హాల్‌లో జరిగే ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్‌తోపాటు కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, దేవాలయ ఈఓ రాజేందర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి శ్రీధర్ రెడ్డి, విద్యుత్ ఏడి అర్జున్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, తహసీల్దార్ విజయ్ కుమార్,నాయకులుముస్తాక్,తాఫిక్,ఎండి.యూసుఫ్‌లతో పాటు సంబంధిత అధికారులు ఉన్నారు.

**-రాఘవేంద్ర గార్డెన్‌లో ఇఫ్తార్‌విందుకు హాజరు..**

సిఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో శనివారం సాయంత్రం 4:30గంటలకు హెలిక్యాప్టర్‌లో కొడంగల్‌కు చేరుకోనున్నారు. అనంతరం 4:40 నుంచి 5:40 గంటలవరకు కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ప్రత్యేకపూజల్లో సిఎం పాల్గొంటారు. స్వామివారికిపట్టువస్త్రాలు సమర్పించిపూజల్లో పాల్గొన్న అనంతరం పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో సాయంత్రం 5:50 గంటల నుంచి 7 గంటల వరకు ముస్లింల ఇఫ్తార్ విందులో సిఎం పాల్గొంటారు. అనంతరం రోడ్డుమార్గాన హైద్రాబాద్‌కు చేరుకుంటారు.

# కబ్జాకేసులో పోలీసు స్టేషన్‌కు జీవన్‌రెడ్డి

-అరెస్ట్ చేయొద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ అందజేత



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

**శంకర్‌పల్లి, మార్చి 28, ప్రభాతవార్త:**

ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి మోకిల పోలీస్‌స్టేషన్‌లో జరుగుతున్న ఓభూకబ్జాకేసులో శుక్రవారం విచారణకు హాజరయ్యారు. శంకర్‌పల్లిమండలం టంగుటూరు, చేవెళ్ల మండలం ఈర్లపల్లిలో భూవివాదానికి సంబంధించి జీవన్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యులపై మోకిల, చేవెళ్ల పోలీసుస్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. కేసులకు సంబంధించి ఇప్పటికే హైకోర్టులో వాదనలు ముగియగా జడ్జి తీర్పు రిజర్వ్‌చేశారు. కాగా జీవన్‌రెడ్డి ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని, పోలీసుల విచారణ ఆపాలని అప్పీల్ చేసుకున్నారు. దీన్ని హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారించిన సర్వోన్నత న్యాయస్థానం అతన్ని అరెస్టేచేయవద్దని ఆర్డర్ ఇచ్చింది. అయితే పోలీసులవిచారణకు సహకరించాలని ఆదేశాలు జారీచేయడంతో శుక్రవారం మోకిల పిఎస్‌కు హాజరయ్యారు. పోలీసులు అడిగినప్రశ్నలకు సమాధానంచెప్పడంతో పాటు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను వారికి అందజేశారు.

**అసలు కేసులు..?**

శంకర్‌పల్లిమండలం టంగుటూరుగ్రామంలోని చైతన్యరిసార్ట్స్‌కు సంబంధించిన భూమిని జీవన్‌రెడ్డి, ఆయన భార్య రజిత ఆక్రమించి ప్లాట్లుచేసి విక్రయించారని సామ దామోదర్‌రెడ్డి మోకిలా పోలీసులకు ఫిర్యాదుచేశారు. 170ఎకరాల్లో93ఎకరాలను విక్రయించగా మిగిలినభూమి తమదేనంటూ, కబ్జా చేశారని ఆరోపించారు. 2016లో ఎంవోయూ కుదుర్చుకున్నప్పటికీ దాన్ని బ్రేక్‌చేసి మిగిలినభూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. దీని ఆధారంగా మోకిల పోలీస్ స్టేషన్‌లో చీటింగ్, దోపిడీసహా వివిధసెక్షన్లకింద కేసునమోదు చేశారు. మరోకేసులో చేవెళ్లమండలం ఈర్లపల్లిలో 20ఎకరాల భూమిలో ఉన్న ఫంక్షన్‌హాల్‌ను కూల్చివేసి ఆక్రమించడంతోపాటు బెదిరింపులకుపాల్పడ్డారని సామ దామోదర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి ఆయనభార్య, తల్లిపై చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు క్రిమినల్ ట్రెస్‌పాస్, ఆక్రమనిర్బంధం, బెదిరింపులు, దోపిడీ, మోసం వంటి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అరెస్ట్‌చేయవద్దని సుప్రీం ఆర్డర్.. ఈరెండు కేసుల్లో ముందస్తు బెయిల్‌కోసం జీవన్‌రెడ్డి, అతనిభార్య, తల్లి హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. మార్చి12, 2025న వాదనలు ముగిసినతర్వాత జస్టిస్ కె.లక్ష్మణ్ తీర్పును రిజర్వు చేశారు. అయితే, మార్చి19, 2025న హైకోర్టు ఈముందస్తు బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది. దీంతో జీవన్‌రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్‌దాఖలుచేసి తమను అరెస్టుచేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.పరిశీలించిన సుప్రీంకోర్టు ముందస్తుబెయిల్ ఇవ్వడంతోపాటు అతన్ని అరెస్ట్ చేయవద్దని ఆర్డర్ జారీచేసింది. అయితే పోలీసులవిచారణకు సహకరించాలని కండిషన్‌పెట్టింది. దీంతో జీవన్‌రెడ్డి శుక్రవారం పిస్‌కు వచ్చి ఆర్డర్‌ను చూపించగా పోలీసులు దాన్ని తీసుకోవడంతో పాటు టంగుటూరు కేసుకు సంబంధించి అతనినుంచి పలు వివరాలు సేకరించారు.

**కబ్జాలు చేసేది కాంగ్రెస్ వాళ్లే..**

విచారణ అనంతరం జీవన్‌రెడ్డిని కబ్జావిషయమై ప్రశ్నించగా, కబ్జాలు తాము చేయమని కాంగ్రెసోళ్లు చేస్తారని బదులిచ్చారు. టంగటూరు ల్యాండ్ వివాదానికి సంబంధించిన తనను అరెస్ట్ చేయవద్దని సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చిందని, దీన్ని పోలీసులకు ఇచ్చేందుకు వచ్చానని స్పష్టంచేశారు. పోలీసులకు పూర్తిగా సహకరిస్తానని విచారణకు ఎప్పుడుపిలిచినా వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. తాను ఎవరిభూమి కబ్జాచేయలేదని, కేసు సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున ఇంతకంటే ఎక్కువమాట్లాడనని చెప్పి వెళ్లి పోయారు.

## సంగాయిపల్లిలో సిసిరోడ్డు పనులు ప్రారంభం

-సిసిరోడ్డు నిర్మాణ పన ులు ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి

**దుద్యాల్, మార్చి 28, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని సంగాయిపల్లిలో సిసిరోడ్డు నిర్మాణ పనులు మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్ఆర్ఈజిఎస్ కింద రూ.5లక్షలతో గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్‌ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. దుద్యాల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్డు, బిటి రోడ్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించి గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామంలో మరిన్ని సిసి రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరుకు నివేదిక అందించామన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు ఆంజనేయులు,జలాలుద్దీన్,అఫ్జల్ పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పోలీస్ కోఆపరేటివ్‌సొసైటీ

-జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి

**వికారాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:**

పోలీస్‌సిబ్బంది సంక్షేమంకోసం పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యతిథిగా జిల్లా ఎస్పీ హాజరై మాట్లాడారు. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. పోలీస్ సిబ్బందికి అకాలమరణం, ప్రమాదాలు, ఇతర అత్యవసరసందర్భాలలో కో-ఆపరేటివ్ సొసైటీ నుండి ఆర్థికసహాయం అందించబడుతుందని వివరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ టివి.హ నుమంత్‌రావు, ఏఓ జోతిర్మని, ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, డిఎస్‌బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు, జిల్లా పోలీస్ అధికారులసంఘం అధ్యక్షులు టి.అశోక్,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువతపాత్ర కీలకం

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్





యువ ఉత్సవ్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రభాతవార్త:**

దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యువత ను ఉద్దేశించి మాట్లాడుతూ, యువత తలుచుకుంటే ఎంతటి కష్టమైన పని అయినప్పటికీ ఛేదించగలుగుతారన్నారు. యువత గొప్ప లక్ష్యాల ు ఎంచుకొని ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు. నచ్చిన రంగాల్లో యువత ప్రత్యేక సాధనతో దేశ, విదేశాల్లో ప్రతిభ ను చాటుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. క్రీడా, సాంస్కృతిక ఇతర వైవిధ్య రంగాల్లో రాణించేలా కృషి, పట్టుదలతో గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు తమ ప్రతిభ ను కనబరచుకోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత కోసం ఎన్నో కార్యక్రమాలు తీసుకువస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. వాటిని అందిపుచ్చుకొని జీవితాల్లో అ నుకున్న గమ్యాలకు చేరే విధంగా పాటుపడాలని యువతకు సూచించారు.

ఎందరో మహనీయులు దేశ ఐక్యత కోసం కృషి చేసిన వారి ఆశయాల ు ఆదర్శంగా తీసుకొని దేశాభ్యున్నతికి పాటుపడాలని కలెక్టర్ సూచించారు. యువతకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రపంచంలో మారుతున్న కాలానికి అ నుగుణంగా సాంకేతిక, వ్యాపార రంగాల్లో సా నుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. చెడు వ్యసనాలకు గురికాకుండా, సమాజంలో మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా యువత వృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా పాటలు, జానపద, పల్లె న ృత్యం, సైన్స్ ఫెయిర్, చిత్ర లేఖనం, కవిత్వం తదితర పోటీల ు నిర్వహించి విజేతలకు బహుమతుల ు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ఐసయ్య, డివైఎస్ఓ హ ుమంతరావు, డిఎం అండ్ హెచ్ఓ వెంకటరవణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జీవరాజు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మల్లిఖర్జున్, రామ సుబ్బారెడ్డి, వివిధ కళాశాలల పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణే విజిబుల్ పోలీసింగ్ లక్ష్యం

-సిఐ పరుశరాం

**ఘట్‌కేసర్, మార్చి 28, ప్రభాతవార్త:**

నేరాల నియంత్రణకు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశరాం అన్నారు. రాచకొండ సిపి జి.సుధీర్‌బాబు ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ రోడ్డులోని వారాంతపు సంతలో ఫూట్ పెట్రోలింగ్ నిర్వహించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులతో మాట్లాడుతూ వారికి చట్టాలపై అవగాహన కల్పిస్తూ నేరాలుజరుగకుండా తగినజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విజిబుల్‌పోలీసింగ్ ప్రాథమిక లక్ష్యం భద్రతా భావాన్ని సృష్టించడం. చట్ట అమలుసంస్థలు చురుకుగా ఉంటాయని, క్రమాన్ని కాపాడటంతో నిమగ్నమై ఉన్నాయని తెలిపారు. దృశ్యమానతను పెంచడంద్వారా నేరాలరేటును తగ్గించగలదని పోలీసు-పౌరుల పరస్పరచర్యలను పె ంచుతుం దని సిఐ తెలిపారు.

## వృద్ధురాలు మెడలో బంగారు గొలుసు చోరీ

-లిఫ్ట్ కోసం బైక్ ఎక్కిన కొద్దిసేపటికే వెంచర్‌లోకి తీసుకవెళ్లి చైన్ స్నాచింగ్ చేసిన వ్యక్తి
-సంఘటన స్థలాన్ని సందర్శించిన పోలీసులు

**శామీర్‌పేట, మార్చి 28, ప్రభాతవార్త:**

తూంకుంటలోని దొంగలమైసమ్మ చౌరస్తావద్ద ఉన్న వృద్ధురాలు తిమ్మాయిపల్లి (ధర్మారం) గ్రామానికి వెళ్లటానికి గుర్తుతెలియని వ్యక్తి బైక్ రాగా లిఫ్ట్ ఎక్కిన కొద్దిసేపటికే బైక్‌ను ఓవెంచర్‌లోకి తీసుకవెళ్లి ఆవృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు (పుస్తెలతాడు)ను ఆవ్యక్తి చోరీచేసి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఈసంఘటన శామీర్‌పేట మండలపరిధిలోని తూంకుంట దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం కీసర మండలం తిమ్మాయిపల్లి (ధర్మారం) గ్రామానికి చెందిన సరపల్లి వరలక్ష్మి(80) పింఛను కోసం ఉదయం 10గంటలకు తిమ్మాయిపల్లి నుంచి దేవరయాంజాల్‌కు వెళ్లి పింఛనుడబ్బులు తీసుకున్నట్లు తెలిపారు. ఆ తరువాత ఆమె తిరిగి దేవరయాంజాల్‌లో బస్సును ఎక్కి తూంకుంటలో దిగి ఆ తరువాత తూంకుంటలో బస్సు ఎక్కి దొంగలమైసమ్మ చౌరస్తావద్ద దిగి తిమ్మాయిపల్లి వెళ్లటానికి తందూరి చౌరస్తావద్ద బస్సు కోసం నిలబడి ఉన్నట్లు తెలిపారు. అయితే మధ్యాహ్నం సమయంలో కీసర వైపున వెళ్తున్న ఆటో వద్ద వరలక్ష్మి కూర్చుని ఉన్నట్లు, అంతలో ఒగుర్తు తెలియని వ్యక్తి బైక్‌పైన వచ్చి ఆమెను తిమ్మాయిపల్లిలో దింపుతానని నమ్మబలికినట్లు, ఆబైక్‌పై ఆమెను ఎక్కించుకున్న కొంతసేపటికే దోమాస్ దాటాక కుడివైపున ఉన్న వెంచర్‌లోకి తీసుకుని వెళ్లి ఆమె మెడలో ఉన్న రెండుతులాల బంగారు పుస్తెలతాడు లాక్కొని చోరీచేసి పారిపోయినట్లు తెలిపారు. బైక్‌పై వచ్చి చైన్‌స్నాచింగ్ చేసిన వ్యక్తి 25నుంచి 30ఏళ్ల మధ్య వయస్సు కల్గి ఉంటారని అన్నారు. కలర్ వైట్ ఆకుపచ్చ రంగు చొక్కా ధరించినట్లు, ఆవ్యక్తి తెలుగులో మాట్లాడుతున్నట్లు ఆ వృద్ధమహిళ తెలిపినట్లు వివరించారు. చైన్‌స్నాచింగ్ చేసిన వ్యక్తిని పట్టుకోవటానికి పోలీసులు రంగంలోకిదిగారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

-నందిగామలో విషాదం

**నందిగామ, మార్చి 28, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నందిగామలో శుక్రవారం ఉదయం గ్రామానికి చెందిన చేన్నగళ్ళ నరేష్(30) రైలు కిందపడి అనుమానాస్పదస్థితిలో ఆత్మహత్య చేసుకున్నట్లు షాద్‌నగర్ రైల్వేస్టేషన్ మాస్టర్ అభ్దేశ్ యాదవ్ ఫిర్యాదు చేశారు. ఈసంఘటనపై రైల్వే స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. మృతుడి చావుకు గల కారణాలు తెలియరాలేదు. ఈవిషాద సంఘటనతో నందిగామ గ్రామంలో అందరిలో విషాదం నెలకొంది.

## సమస్యలకు జాతీయస్థాయి హాక్ స్పింట్‌లు పరిష్కారం



పోచారం మున్సిపల్ దివ్యానగర్ నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్‌న కళాశాలలో నిర్వహించిన జాతీయ స్థాయి హాక్ స్పింట్ 25కు హాజరైన విద్యార్థులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 28, ప్రభాత వార్త:** సమాజంలో ఎదురౌతున్న పలు దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపటానికి జాతీయ స్థాయి హాక్ స్పింట్ 25 ఎంతగానో ఉపయోగపడుతుందని నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల డైరక్టర్ దివ్య నల్ల అన్నారు. పోచారం మున్సిపల్‌లోని దివ్యానగర్ నల్లమల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జాతీయ స్థాయి ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా హాక్ స్పింట్ 25 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని ఆయా 32 కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ, ఏఐ, మిషన్ లెర్నింగ్, రోబోటిక్స్, క్లైమెంటు ఛైజింగ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి 50 వేల రూపాయల నగదుపంపిణీ చేసినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎన్‌వి. రమేశ్, అధ్యాపకులు స్నేహ నల్ల, రాజు, రమ్య, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య



షాదీముబారక్ చెక్‌లను అందజేస్తున్న చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల,మార్చి 28,ప్రభాతవార్త :** మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన 81,09,396.00 రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మహిళలు అవసరైన నిధులను మంజూరు చేస్తున్నామన్నారు. పెళ్లి చేసుకుంటున్న మహిళలకు ప్రభుత్వం చేయూత నిస్తుందన్నారు. మహిళల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం విరివిగానిధులుమంజూరుచేస్తుందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిచేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసీల్దార్ క్రిష్నా, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు మల్లేష్ యాదవ్, పాండు, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుల మర్పల్లిక్రిష్ణారెడ్డి, నరేందర్, రవి, మదునూదన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాన్‌గౌడ్, రామచంద్రయ్యగౌడ్, సాయిరెడ్డి, వడాలరాములు, ఉపేందర్‌సింగ్ పాల్గోన్నారు.

## శోభాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



శోభాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 28 :** అందరికీ ఆదర్శం శ్రీరామచంద్రుడు అని ఆయన రామపాలన స్పూర్తితో హిందూ బంధువులు ఏకమై ఐక్యత చాటాలని విశ్వంహిందూ పరిషత్ నేత బండారు రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని శివమారుతి గీతా అయ్యప్ప దేవాలయ సమావేశ మందిరంలో హిందూవాహిని అధ్యక్షుడు గుడాల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం, యువనేత చెట్ల వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శోభాయాత్ర ఒక గొప్ప కార్యక్రమమని, ఆదర్శ పాలనను అందించి రామరాజ్యాన్ని స్థాపించిన గొప్ప యుగ పురుషుడు శ్రీరాముడు అని అన్నారు. శ్రీరాముడు అందరి వాడని, కుల మతాలకు అతీతంగా ప్రజలను తన కన్న బిడ్డల్లా పాలించిన మహనీయుడని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శ్రీరామనవమి శోభాయాత్ర స్పూర్తితో హిందూ సోదరులంతా ఐకమత్యంగా తరలిరావాలని, శోభాయాత్ర ఏప్రిల్ 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రారంభం అవుతుందని, ప్రతి హిందువు ఈ కార్యక్రమానికి తరలివచ్చి యాత్రను దిగ్విజయం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు మఠం రాచయ్య, మల్చలం మురళి, హరి భూషణ్, క్యామ మహేష్, మంగ శ్రీశైలం, శ్రావణ్, సాయి గౌడ్, కాసోజు శివ, శివశంకర్, అమ్ములు, మ్యాడమోని మధు, చెర్క శివ, శ్రీనాథ్, కిరణ్ గౌడ్, అజయ్, ప్యాట అశోక్, మోహన్ సింగ్, కుడుముల బాల్‌రాజ్, కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, విశ్వం, బస్వం, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ



ముస్లింలకు రంజాన్ కీట్లు అందజేస్తున్న మండల అధ్యక్షులు సుందరి అనిల్

**కోట్‌పల్లి, మార్చి 28, ప్రభాతవార్త;** ముస్లీం మైనార్టీలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ పండుగ అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో ముస్లీంలకు రంజాన్ పండుగ సందర్భంగా కీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ముస్లీంలు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే పండుగల్లో రంజాన్ పండుగ ఒకటి నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలను పాటించిన అనంతరం భక్తి శ్రద్దలతో రంజాన్ పండుగ జరుపుకోవడం అనవాయితీ అని ప్రతి ఒక ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, ఈకార్యక్రమంలో నాయకులు, ముస్లింలు పాల్గోన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ వెంకటరమణ మరిన్ని అవార్డులను అందుకోవాలి

## ఘనంగా సత్కరించిన చేవెళ్ల నాయకులు

**చేవెళ్ల, మార్చి28, ప్రభాతవార్త :** చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ వెంకట రమణకు చేవెళ్లమండలకాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. రిజిస్ట్రేషన్ శాఖలో పనిచేస్తున్న చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ వెంకట రమణకు అరుదైన గౌరవంతో రాష్ట్ర ప్రభుత్వం అవార్డును అందజేసినందుకు శుక్రవారం చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అయను శాలువాతో చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీక్రిష్టారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగం చేస్తూనే సామాజిక దృక్పదంతో చైతన్యం కలిగించి, 2014లో ఆనందం అనే కథల పుస్తకంను రచించారన్నారు. ఆపుస్తకంకు కేంద్రసాహిత్య ఆకాడమి అవార్డును అందుకునిచరిత్రనుసృష్టించారన్నారు. ఆనందం కథల సంపుటిని షోలాపూర్‌కు చేందినబుధారంరేణుకఆనంద పేరున మరాఠీలోకి అనువాదం చేశారని గుర్తుచేశారు. ఆనంద మొదటి కథను మహారాష్ట్రలోని షోలాపూర్ యూనివర్సిటిలో బిఎ మొదటి సంవత్సరం విద్యార్దులకు పాఠ్యాంశంగా తీసుకున్నారన్నారు.. మనిషికి దనం పట్ల మోజు, ఆశ అనేవి చాలా సహజం, ఆ రెండు శృతి మించినప్పుడు మనిషికి అనందం దూరం అవు తుందని, జీవితంలో నిజమైన సుఖం అంటే ఎమిటి? అనందం అంటే ఎమిటి? అని కథను చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ వెంకట రమణ సవివరంగా రాసి ఎంతో మందికి కనువిప్పును కలిగించారన్నారు. అనందం పుస్తకాన్ని కేంద్ర సాహిత్య ఆకాడమి చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ వెంకట రమణ రచించిన కథను 24 భారతీయ భాషలలోనికి అనువాదం చేయడానికి ప్రభుత్వ నిర్ణయం తీసుకుంతన్నారు. ముందుగా శ్రీమతి పారనంది నిర్మల హిందీ అనువాదం పూర్తి చేయించి ప్రచురించారన్నారు. గతంలోను మహారాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తక నిర్మాణ, పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్ద చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ వెంకట రమణ వేగేచుక్క అనే కథను యువభారతి పన్నెండవ తరగతి పుస్తకంలోనూ పల్లెకు పోదాం అనే కథను బాలభారతి ఎనిమిదవ తరగతి పుస్తకంలోనూ చేర్చిన సంఘతి తెలిసిందేనన్నారు. చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్



సబ్ రిజిస్ట్రార్ వెంకట రమణను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వెంకటరమణఉస్మానియా విశ్వవిద్యాలయంలో చందమామ కథలు వ్యక్తిత్వ వికాసంఅంశంపైపిహెచ్‌డి డీగ్రీని పూర్తి చేసి డాక్టరెట్ పట్టాలను తీసుకున్నా రన్నారు. అమ్మమనసు తెలుగు పుస్తకంతో తెలుగు యూనివర్సిటి అవార్డును తన సోంతం చేసుకున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ వెంకట రమణకు స్దిరాస్ది కొనుగోలు చేసే ప్రజల ఉపయోగం నిమిత్తం రచన, దర్శకత్వం వహించిన జాగ్రత్త స్దిరాస్ది కోనేముందు అనే షార్ట్‌ఫిల్మ్ సిరాస్ది కొనుగోలు చేసేముందు ప్రజలు తీసుకోవాల్సిన అనేక జాగ్రత్తలను సవివరంగా వివిరించారన్నారు. ప్రభుత్వ అధికార వెబ్‌సైట్‌లో షార్ట్ ఫిల్మ్‌ను పొందుపర్చిందన్నారు. చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్ వెంకటరమణ సిరాస్ది కొనుగోలు చేసేముందు ప్రజలు తీసుకోవాల్సిన అనేక జాగ్రత్తలను చేసిన షార్ట్‌ఫిల్మ్‌ను దాదాపు 20 లక్షల మంది ప్రజలు చూశారన్నారు. దీంతో ప్రజలు ఎంతో అవగాహనను పోందారని ప్రభుత్వం చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ వెంకట రమణకు ఎంతో గౌరవంతో అవార్డులతో సత్కరించిందని, రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని అవార్డులను అందకోవాలన్నారు. గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ మంగళియాదగిరి, నాయకులుమర్పల్లిక్రిష్టారెడ్డి, మర్పల్లిసాయి కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలకు కొండంత అండగా నిలబడతాం : ఎమ్మెల్యే శంకర్

**కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల అందజేత**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 28 :** రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తోందని, ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొండంత అండగా నిలబడుతుందని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు కావాల్సిన అవసరాలను సమకూర్చుతూ ముందుకు సాగుతున్నామని, ఇందులోఎలాంటిసందేహం లేదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రజలకు స్వయంగా అందజేశారు. నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్, కొత్తూరు, కొందుర్గు, చౌదరిగూడ, కేశంపేట, నందిగామ మండలాలకు చెందిన 65 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా రూ.24 లక్షల 5 వేల రూపాయల చెక్కులను అందజేశారు. అదేవిధంగా కొత్తూరు మండలానికి చెందిన 28 మంది లబ్దిదారులు, కొందుర్గు మండలానికి చెందిన 53మంది, చౌదరిగూడ మండలానికి చెందిన 42 మంది, కేశంపేట మండలానికి చెందిన 79 మంది, నందిగామ మండలానికి చెందిన 16 మందికి, మొత్తంగా 218 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కింద 2 కోట్ల 18 లక్షల పది వేల 116 రూపాయల విలువైన చెక్కులను అందజేసినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. సుమారు దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ఒక్క రోజు అందజేసినట్లు తెలిపారు. కిక్కిరిసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మండల పరిషత్ సమావేశ మందిరంవందలాది మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం అందజేయడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు మండల పరిషత్ సమావేశ మందిరం జనాలతో కిక్కిరిసింది. లబ్దిదారులు కుటుంబసభ్యులతో పెద్దఎత్తున తరలిరావడంతోకార్యక్రమం విజయవంతమైంది. ఉగాది, రంజాన్



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

పండగలకు ముందు ప్రభుత్వం ద్వారా చెక్కులు అందజేయడంతో లబ్దిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పండగకు ముందు తమకు చెక్కులు అందజేసినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ జడ్పీటీసీలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, పి.వెంకట్‌రాంరెడ్డి, ఆయా మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జంగ నరసింహ్మా యాదవ్, చలివేంద్రంపల్లి రాజు, హరినాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులుసుదర్శన్ గౌడ్, గంద్రాతి బాల్‌రాజ్ గౌడ్, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, చంద్రకాంత్, వై.యాదగిరి యాదవ్, చెంది తిరుపతి రెడ్డి, రఘునాయక్, సీతారాం, లింగారెడ్డిగూడెం అశోక్, జాంగారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి బంజారాల క్షీరాభిషేకం



**బొంరాస్‌పేట్, మార్చి 28,** ప్రభాతవార్త: బంజారాలు శుక్రవారం మండల కేంద్రంలోని కూడలిలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. బంజారాల మాతృ భాష గోర్ బోలి నీ రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ బుధవారం గడ్డం ప్రసాద్ అధ్యక్షత న జరిగిన శాసన సభలో పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు తీర్మానం ప్రవేశ పెట్టగా.. సభ ఆమోదించింది. దీనికి కృతజ్ఞతగా హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆసంఘం మండల నాయకుడు సంతోష్ నాయక్ మాట్లాడుతూ, బంజారాల అభివృద్ధి, సంక్షేమం కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. ౹ రామచంద్రా రెడ్డి, మోత్యానాయక్, ప్రకాష్ గౌడ్, కుమ్మరికిష్టప్ప, బుక్కఖలీం, గొట్టిముక్కుల నర్సింలు తదితరులున్నారు.

## నీరు గార్చేందుకే కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ సవరణ బిల్లు

**బొంరాస్‌పేట్, మార్చి 28,** ప్రభాతవార్త: వక్ఫ్ బోర్డుల ౹ నీరు గార్చేందుకే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు ౹ లోక్ సభలో ప్రవేశ పెట్టిందని ఈ బిల్లు ను యావత్ ముస్లిం సమాజము తీవ్రంగ వ్యతిరేకిస్తున్నదని తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహాబ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని జామియా మసీదు ఆవరణలో గ్రామ అఖిల పక్ష ముస్లిం నాయకులతో కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రతి పాదించిన వక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేకిస్తూ శాంతి యుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా మైనార్టీ హక్కుల ౹, వక్ఫ్ బోర్డు స్వయం ప్రతిపత్తినీ నియంత్రించి అధికారాల ౹ కాలారాయలనే లక్ష్యం తోనే కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. యావత్ వక్ఫ్ ఆస్తుల ౹ ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చుకునీ ముస్లింల ౹ అధోగతి పాలు చేసేందుకే బలమైన కుట్ర తో కేంద్రం వక్ఫ్ సవరణ బిల్లును ప్రతి పాదించిందని ఆయన ఆరోపించారు. అందుకే ముక్త కంఠంతో యావత్ ముస్లిం సమాజం బిల్లును వ్యతిరేకిస్తున్నామని అభిప్రాయాల ౹ పరిగణలోకి తీసుకోకుంటే ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సంఘం తాలుకా అధ్యక్షుడు ఈం సలాం, మతిన్, ఖాజా మైనోద్దిన్, మహ్మద్, గఫార్, లిసాన్, వసీం పాల్గొన్నారు.

## ముస్లిం హక్కుల పరిరక్షణ శాంతియుత నిరసన



**కొడంగల్, మార్చి28 ప్రభాతవార్త:** అన్‌ఇండియా ముస్లీం పర్సనల్‌లా పిలుపుమేరకు శుక్రవారం కొడంగల్‌లో తెలంగాణా రాష్ట్ర మైనార్టీ హక్కులపోరాట సమితి అద్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మెహమ్మద్ వసీం మాట్లాడుతూ వక్స్ బోర్డు బిల్లుపై జరుగుతున్న పార్లమెంట్ చర్చలు ముస్లీంల ఆస్త, సాంస్కృతిక, ఆర్థికహక్కుల పరిరక్షణలో ప్రస్తుత విధానాన్ని కొన సాగించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త చట్టం ప్రవేశపెట్టడంపై ఏర్పడే అనిశ్చితి, నష్టాలపై వివిధ సమాజ వర్గాలు తమ నిరసనను ప్రకటిస్తున్న వ్పటికిదీనిపై సమగ్రసమన్వీత చర్చలు, నిర్ణయాలు తీసుకోవడం అత్యంతముఖ్యమనినిపుణులుసూచిస్తున్నారని పేర్కొన్నారు.

## విద్యార్థుల సామార్థ్యాలను పెంపొందించేందుకు కృషిచేయాలి

### మండల విద్యాధికారి నర్సింగ్‌రావు

**పెద్దేముల్, మార్చి28, ప్రభాతవార్త:** విద్యార్థులసామార్థ్యాలనుపెంపొందించె ందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని మండల విద్యాదికారి నర్సింగ్‌రావు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్ ప్రాథమికపాఠశాలనుఆయన సందర్శించి తెలుగు, గణిత సామార్థ్యాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగానర్సింగ్‌రావుమాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి వారి విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చూడాలని అన్నారు. విద్యార్థులు కూడా ముందుగా ఒకలక్ష్యాన్నిఎంచుకొని ఆలక్ష్య సాధనగా ముందుకు సాగాలని అన్నారు. క్రమశిక్షణతో మెలిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. కష్టంతో పాటు ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను చేదించవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూర్, మార్చి 28, ప్రభాతవార్త :** పేదలఅభ్యున్నతే ప్రభుత్వ ప్రధానలక్ష్యమని, పేదల సంక్షేమానికి అంకితభావంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను కొత్తూర్ మున్సిపాలిటీ, మండల పరిధికి చెందిన లబ్దిదారులకు ఎమ్మెల్యే శంకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్‌ముదిరాజ్‌తో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ఎంతోమేలు కలిగిస్తున్నాయన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందన్నారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కె.సురేందర్, శివశంకర్‌గౌడ్, పి.మహేష్‌గౌడ్, పి.కృష్ణ, చిల్కమర్రి నరసింహ్, రాజు, పార్టీ నాయకులు ౹ ఉన్నారు.



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## సిఎం సహాయ నిధి ఒక వరం ఎమ్మెల్యే యాదయ్య



చెక్కులు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నవాబుపేట, మార్చి28, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహయ నిధి లబ్దిదారులకు ఒక వరమని చెవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపిడీవో కార్యలయంలో పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహయనిధిచెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయాకారణాలతో అధికమొత్తం డబ్బులు కర్చుచేసిన తరుణంలో ఈ నిధులు కొంత ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. తగిన పత్రాలతో ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఈ సహయం అందుతుందని ఆయన చెప్పారు. ఈ నిధులను సరైన విధంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చర్మన్ పోలీసు రాంరెడ్డి, ఏఎంసీ చర్మన్ గీతాసింగ్, డైరెక్టర్లు నర్సింహరెడ్డి, ఖదీర్, రాజశేఖర్‌రెడ్డి, కుమార్, లింగం, పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**దోమ, మార్చి 28 ప్రభాతవార్త :** నేడు శనివారం నాడు దోమ మండల కేంద్రములోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో సర్వసభ్య సమావేశంనిర్వహిస్తున్నట్లువ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు యాదవరెడ్డి తెలిపారు. 01.04.2024నుండి30.09.2024 జమాఖర్చుల గురించి, 2023.2024 ఆస్తిఅప్పుల గురించి, 2024.2025 బడ్జెట్ గురించి, నూతన బైలాగురించిచర్చించడము జరుగుతుందని అన్నారు. ఉదయం 11.30 గంటలకు జరిగే సర్వసభ్య సమావేశానికి రైతులు అందరు హాజరు కావాలని కోరారు.

## మహిళా అధికారులను సన్మానించిన రెడ్ క్రాస్ సొసైటీ



మహిళా అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 28 :** షాద్‌నగర్ డివిజన్‌లో అత్యుత్తమ సేవలు అందిస్తున్న మహిళా అధికారులను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఇన్జూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) రాష్ట్ర బృందం ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్డీవో ఎస్.ఆర్. సరిత, మున్సిపల్‌కమిషనర్‌సునీత, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో విజయలక్ష్మీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.ప్రవీణ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, సామాజిక వేత్త డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు పాల్గొని అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా మామిడి భీమిరెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, కేవలం కుటుంబ వ్యవస్థకే కాకుండా, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమోఘమని, అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం లేకుండా ఎలాంటి పురోగతి సాధ్యం కాదని, వారు తమ విధి నిర్వహణలో చూపుతున్న నిబద్ధత, సమర్పణ గమనించదగ్గరని అన్నారు. సామాజికవేత్త వెంకన్నబాబు మాట్లాడుతూ షాద్‌నగర్ డివిజన్‌లో ఉన్న మహిళా అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సిసిఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రవీణ మాట్లాడుతూ ఒక స్వచ్చంద సంస్థ మహిళల సేవలను గుర్తించి గౌరవిస్తుందంటే అది సమాజ అభివృద్ధికి మంచి సూచిక అని అన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, సిసిఐ సభ్యులు, స్థానికప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళాసంఘాలప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా

### మామిడి మధుసుదన్ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నిక



**మొయినాబాద్, మార్చ్ 28, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ న్యాయవాదుల అసోసియేషన్ రాజేంద్రనగర్ కోర్టులో గురువారం జరిగిన బార్‌అసోసియేషన్ ఎన్నికల్లో మొయినాబాద్‌కు చెందిన మధుసుదన్ రెడ్డిని నాయ్యవాదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మిగితా పోస్టులకు ఎన్నికలు పోటిజరుగగా అధ్యక్షునిగా కాసోజు యాదగిరి ప్రధాన కార్యాదర్శిగా బంధయ్య, సంయుక్త కార్యదర్శిగా జ్ఞానేశ్వర్ చారి, మహిళా కార్యాదర్శిగా అనిత, కోశాధికారిగా లక్ష్మయ్య, లైబ్రేరియన్‌గా అమృత్ రెడ్డి, స్పోర్ట్స్ కార్యదర్శిగా కిరణ్ అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా భగేందర్ సింగ్, యశ్వంత్, మహేందర్ రెడ్డి, రాజు, రమేష్, గెలుపొందారు, ఈసందర్భంగా మధుసుదన్‌రెడ్డి, మాట్లాడుతూ న్యావాదులకు అన్నివేళలా అందుబాటులో ఉంటు, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా, వారిహక్కులను, రక్షించేవిధంగాముందు వరుసలో ఉండి పినిచేస్తానని హమిఇచ్చారు, అదేవిధంగా బార్ మరియు బెంచ్ సంబంధాలు అన్నివిధాలుగా సహకరించేవిధంగాఉంటానని ఈసందర్భంగా ఆయన మాటల్లో పంచుకున్నారు, నూతనంగా ఏర్పడిన అసోసియేషన్ మెంబర్లు తధితరులు పాల్గోన్నారు,

## కళాకారులకు సన్మానం



కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 28 :** ఈనెల కోదాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కళా ప్రదర్శన విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్‌కు చెందిన ప్రఖ్యాత కళాకారులు శ్రీనివాస్ రెడ్డి, జి.చెన్నయ్య, ఏ.నర్సింలు గౌడ్, ఎన్.మాణిక్యం, కె.సత్యనారాయణలు పాల్గొని తమ కళా ప్రదర్శనతో అలరించారు. ఈ సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో షాద్‌నగర్ విశ్రాంత ఉద్యోగుల భవనంలో సంఘం అధ్యక్షుడు రామారావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేసి కళాకారులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. పలువురుప్రముఖులుమాట్లాడుతూతెలుగుసంస్కృతిని, కళలను పరిరక్షించేందుకు కళాకారులపాత్రఎంతో కీలకమని అన్నారు. అలాగే పద్యాలు, సాహిత్య స్పూర్తిని ప్రజల్లో నింపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జగదీశ్వర్, శ్రీవాణి సంస్కృతిక కళాబంధువు బండారు రమేష్, విష్ణు సహస్ర పారాయణ అధ్యక్షుడు స్వరాజ్ బాబు, అన్నదాత జి.గోపాల్ రావు, అసోసియేట్ అధ్యక్షుడు బి.శంకర్, కళాకారుడు డిఏ గోపాల స్వామి, రాధా కిషన్ రావు, వి.గిరిజ, ధుర్యోధన పాత్ర కళాకారులు కె.సత్యనారాయణ, లక్ష్మీ నరసింహ్మారావు, కె.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రాజు, జిల్లా అధ్యక్షుడు ఏ.గోపాలన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే శంకర్‌కు మొక్కను అందజేస్తున్న కమిషనర్ సునీత

**షాద్‌నగర్, మార్చి 28, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ పట్టణంలో రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా మున్సిపల్ సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం పట్టణమున్సిపల్ సమావేశమందిరంలో కార్యాలయ సిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈసమీక్షాసమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా సత్వరమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటివసతికి సంబంధించిన వనరులను పటిష్టపరుచుకోవాలని కమిషనర్ సూచించారు. అదేవిధంగా బోర్లు రిపేరు ఉంటే వెంటనే వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్య పనుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, కాలనీలో డ్రైనేజీసమస్యపై ఎప్పటికప్పుడు స్పందించి చర్యలుచేపట్టాలన్నారు. దోమలబెడద లేకుండా ఫాగింగ్‌చేయాలని, ముఖ్యంగా వీధిదీపాల రూపకల్పనలో నిర్లక్ష్యంచేయకూడదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా వీధిదీపాలు ఏర్పాటుచేసుకోవాలని ఆదేశించారు. టియుఎఫ్ఐడిసి నిధులు మరో పదిరోజుల్లో వచ్చే అవకాశం ఉందని, వీటితో అన్ని పనులు పూర్తిచేసుకోవచ్చని సూచించారు. మున్సిపల్ సిబ్బంది కొరత అంశాన్ని ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. మున్సిపాలిటీకి వివిధపనులపై వచ్చే ప్రజలకు సిబ్బంది తగు సమాధానం చెప్పాలని, ముఖ్యంగా ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి ఎవరైనా అనుమానాలతో వస్తే వారికి నివృత్తిచేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలు అందించడంలో సిబ్బంది ముందుండాలని కోరారు. ఈసందర్భంగా కమిషనర్ సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాలమేరకు మున్సిపాలిటీలో సిబ్బంది అన్నివిధాల పనులు నిర్వహిస్తారని, ఎక్కడా అలసత్వం జరగదని వివరించారు.

## జాతీయ రహదారిపై సిసి కెమెరాలు



సిఐ నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**శంషాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:**
హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై తొండుపల్లి వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు శంషాబాద్ ఇన్స్పెక్టర్ కట్ట నరేందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. స్థానిక భారతీయజనతాపార్టీ నాయకుడు కొండ పరమేష్ గౌడ్ సౌజన్యంతో వీటిని ఏర్పాటుచేశారు. కెమెరాలను ఏర్పాటుచేసిన సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న నేరాలను అరికట్టడంలో, నేరస్తులను గుర్తించడంలో సిసి కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని అన్నారు. కాలనీలో, బస్తీలో, రహదారులపై సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ప్రజలను ఆయన కోరారు. తొండుపల్లిలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకువచ్చిన పరమేష్‌గౌడ్‌ను ఆయన అభినందించారు. సిసి కెమెరాల ఏర్పాటుచేయడం వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన సూచించారు. సిసి కెమెరాల దాత కొండ పరమేష్‌గౌడ్ మాట్లాడుతూ సిఐ నరేందర్‌రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహంతో వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు నేరస్తుల సంచారాన్ని కనిపెట్టడంలో సిసి కెమెరాలు ఎంతో కీలకపాత్ర వహిస్తాయని ఆయన తెలిపారు. నేరాల నారికట్టడంలో పోలీసులకు సహకరించడానికి తానెప్పుడు ముందు ఉంటానని పరమేష్‌గౌడ్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెదిరిపాటి సుధాకర్‌గౌడ్, దొడ్డ వెంకయ్య, కదిరిపాటి శేఖర్‌గౌడ్, రేణుక అశోక్‌గౌడ్, పోలేపల్లి సునీల్‌గౌడ్, కోదారు సుఖేందర్, కొండా సుదర్శన్‌గౌడ్, సిద్దులు నర్సింగ్, దామోదర్ గౌడ్(వంటి) రాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల అసోసియేషన్ ఉపాధ్యక్షుడి ఎన్నిక

**మొయినాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:**
రాజేంద్రనగర్ న్యాయవాదుల అసోసియేషన్ రాజేంద్రనగర్ కోర్టులో గురువారం జరిగిన బార్‌అసోసియేషన్ ఎన్నికల్లో మొయినాబాద్‌కు చెందిన మధుసూదన్‌రెడ్డిని న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా పోస్టులకు ఎన్నికలు పోటీజరుగగా అధ్యక్షునిగా కాశోజు యాదగిరి ప్రధాన కార్యదర్శిగా బంధయ్య, సంయుక్త కార్యదర్శిగా జ్ఞానేశ్వర్ చారి, మహిళా కార్యదర్శిగా అనిత, కోశాధికారిగా లక్ష్మయ్య, లైబ్రేరియన్‌గా అమృతరెడ్డి, స్పోర్ట్స్ కార్యదర్శిగా కిరణ్ అదేవిధంగా కార్యవర్గసభ్యులుగా భగందర్‌సింగ్, యశ్వంత్, మహేందర్‌రెడ్డి,రాజు, రమేష్, గెలుపొందారు. ఈసందర్భంగా మధుసూదన్‌రెడ్డి, మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు, ప్రతి ఒక్కరికి న్యాయంజరిగేలా, వారిహక్కులను, రక్షించేవిధంగా ముందువరసలో ఉండి పనిచేస్తానని హామీయిచ్చారు. అదేవిధంగా బార్ బెంచ్ సంబంధాలకు అన్నివిధాలుగా సహకరించేవిధంగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన మాటల్లో పంచుకున్నారు. ఈకార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ మెంబర్లు పాల్గొన్నారు.

## 16కోట్లకు చేరిన మల్కారం సహకారసంఘం టర్నోవర్

**-బుర్కుంట సతీష్**



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బుర్కుంట సతీష్

**శంషాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:**
రైతులకు అండగా ఉంటూ సమయానికి సహకారరుణాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న మల్కారం సహకార సంఘం టర్నోవర్ 16కోట్లకు చేరిందని డిసిసిబి డైరెక్టర్ మల్కారం సహకారసంఘం చైర్మన్ బుర్కుంట సతీష్ అన్నారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన సహకారసంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. 9మంది రైతులకు దీర్ఘకాలిక రుణాలు 35లక్షల26వేల800రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. 26 మంది రైతులకు పంటరుణాలను కింద 38లక్షల70వేల రూపాయలను అందజేయడానికి సంసిద్ధత వ్యక్తంచేశారు. ఎప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ వారికిసేవలు అందించడమే సహకారసంఘం ధ్యేయమని పేర్కొన్నారు. గతంలో రుణాలుతీసుకున్న రైతులు సకాలంలో వాటిని చెల్లించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సహకారసంఘం డైరెక్టర్లు మహమ్మద్ వాజిద్, తెలుగు శంకరయ్య, పిండి లక్ష్మి కృష్ణారెడ్డి, మూడవత్ రెడ్డి సహకారసంఘం కార్యదర్శి సురేందర్, సిరిటి విక్రమ్ పాల్గొన్నారు.

## త్రాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి

**-బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్**



ఎంపిడిఓకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి మండలనాయకులు

**యాచారం, మార్చి 28, ప్రభాతవార్త:**
వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని రాబోవు రోజుల్లో గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని యాచారం మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ మహారాజు అన్నారు. యాచారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడీవో నరేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేస్తూ గ్రామాలలో త్రాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. యాచారం మండలంలోని అన్ని బావుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగు త్రాగునీటి ఎద్దడి ఏర్పడిందని ప్రభుత్వ అధికారులు వాటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని కోరారు. గాండ్ల గూడ, గున్ గల్ గ్రామాలలో వేసవి బోర్లు ఫలించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గోగికర్ రమేష్,బీరప్ప ,నడికుడి కృష్ణ ,పల్లిప నరేష్, ,నాల్లెల రమేష్, వాటు మల్లేష్, పత్తి రాజు, పెద్దులు కొండాపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దోమలో తైబజార్ వేలంపాట

**దోమ, మార్చి 28, ప్రభాతవార్త:**
నేడు (శనివారం) దోమ మండల కేంద్రములోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో తైబజార్ వేలంపాట నిర్వహిస్తున్నట్లు దోమ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. దోమ గ్రామములో ఒక సంవత్సరము (01.04.2025 నుండి 31.03.2026 వరకు) సంతలో కూరగాయలు ఇతర వస్తువులు అమ్ముటకు వచ్చిన వారి దగ్గర టాక్స్ వసూలు చేసుకొనేందుకు బహిరంగ వేలంపాట జరుగుతుందని తెలిపారు. ఉదయం 11.30 గంటలకు జరిగే వేలం పాటలో పాల్గొనేవారు గ్రామ పంచాయతీ బాకీలు ఉండరాదని,3000 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని దోమ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.

## ఎలక్ట్రానిక్ వస్తువుల్లో నాణ్యతా ప్రమాణాలు ముఖ్యం

**-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



నూతన షోరూంలో ల్యాప్‌టాప్ కొనుగోలుచేస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, మార్చి 28, ప్రభాతవార్త:**
విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలకోసం దూరంవెళ్లకుండా షాద్‌నగర్ పట్టణంలోని కనీవినీ ఎరుగనిరీతిలో షోరూంను ప్రారంభించడం విశేషమని, మంచి నాణ్యతాప్రమాణాలు పాటించి ఎలక్ట్రానిక్‌వస్తువులను ప్రజలకు అందజేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పరిగి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ షోరూమ్‌ను ఎమ్మెల్యే శంకర్ చేతులమీదుగా ప్రారంభించారు. షోరూం అధినేత రాజ్‌కుమార్‌ను అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తనవ్యక్తిగత కార్యదర్శి, కాంగ్రెస్ కార్యకర్త అశోక్ కుమార్తెకోసం ఒకల్యాప్‌టాప్‌ను కొనుగోలుచేసినట్లు తెలిపారు. పట్టణంలో పెద్దఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాల విక్రయాలకోసం పెద్దఎత్తున షోరూం ప్రారంభించడం విశేషమని అన్నారు. ప్రతి చిన్నవస్తువుకోసం హైదరాబాద్, ఇతరప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే అన్నిరకాల సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేకు మొక్కను అందజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, అగ్గనూరు బస్వం, కెకె కృష్ణ, లింగారెడ్డిగూడెం అశోక్, దిలీప్, ముబారఖ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా దారిని కబ్జా చేశారని తహసీల్దార్‌కు ఫిర్యాదు



షాబాద్ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న మైనార్టీ నాయకులు

**షాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:**
షాబాద్‌లోని ఈద్గా రహదారిని కొందరు అక్రమంగా కబ్జాచేశారని ఆరోపిస్తూ శుక్రవారం తహసీల్దార్ అన్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా షాబాద్ మండల మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఈద్గా రహదారికి అడ్డంగా ఫ్రీకాస్ట్ వేసినవారిపై చట్టపరమైన చర్యలుతీసుకొని, దారిని విడిపించాలన్నారు. షాబాద్ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 3 నుండి షాబాద్ ఈద్గాకు తాతలకాలం నుండి వెళ్లేవారమని తెలిపారు. ఈమధ్యన కొందరు అక్రమంగా దారికి అడ్డంగా ఫ్రీకాస్ట్‌వేసి కబ్జాచేశారని ఆరోపించారు. వెంటనే కబ్జాచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఈద్గాకు దారివెళ్లేలా చూడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు మతిన్, అస్మత్ పాషా, మజీద్, షాహిద్, వాజిద్, తదితరులు ఉన్నారు.

## క్విజ్ పోటీల్లో తిమ్మారెడ్డిగూడ విద్యార్థుల ప్రతిభ

**షాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:**
మండలంలోని హైతాబాద్ జెడ్పిహెచ్ఎస్ ఆవరణలో వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డిగూడగ్రామ విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారు. ఈసందర్భంగా వెల్స్పన్ ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ సురేఖ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పాటుచేసుకొని లక్ష్యసాధన కోసం కృషిచేయాలని సూచించారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయురాలు వసంతమాట్లాడుతూ ఫౌండేషన్‌సహకారంతో షాబాద్ మండలం, హైతాబాద్ జిల్లాపరిషత్ స్కూల్‌లో జిల్లాస్థాయిలో క్విజ్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సురేఖతో కలిసి గెలిచిన తిమ్మారెడ్డిగూడ విద్యార్థులకు మొదటి, ఉరెళ్ల విద్యార్థులకు ద్వితీయ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తైబజార్ వేలంప్రకటన రికార్డు

**పెద్దేముల్, మార్చి 28, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండల కేంద్రంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి లాలప్ప అధ్వర్యంలో నిర్వహించిన తైబజార్, వాటర్‌పిల్లర్ వేలంప్రకటన రికార్డుసృష్టించింది. ఈవేలం ప్రకటనలో తైబజార్‌ను 1లక్షా90 వేల 600 వందలకు చాకలి రంగయ్య, వాటర్ పిల్లర్‌ను రూ.3 లక్షల,5వేల 500 వందలకు బోయిని వెంకటయ్య కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా లాలప్ప గ్రామపంచాయతీ అభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములుకావాలన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు ప్రజాస్వామ్యంపై దాడి

**-షాద్‌నగర్‌లో ఆయా మసీదుల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన**




షాద్‌నగర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు

**షాద్‌నగర్, మార్చి 28, ప్రభాతవార్త:**
కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ (సవరణ) బిల్లును ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడిగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు పేర్కొంటుందని షాద్‌నగర్ పట్టణానికి చెందిన ముస్లిం నాయకులు హఫీజ్ అన్వర్, అలీమ్ షాకిబ్, హాజీ, ఫయాజ్ భాయ్, నయీం, ఇర్ఫాన్, యూసుఫ్ గోరి, పర్వేజ్, ఆసిఫ్, షాకీర్, షకీల్, తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సపల్ లాబోర్డు పిలుపుమేరకు శుక్రవారం నమాజ్ ప్రార్థనల అనంతరం ఆయా మసీదులవద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. వక్ఫ్ ప్రయోజనాల కోసం భూమిని ఎవరు దానం చేయవచ్చో నిర్ణయించడంపై ఉద్దేశపూర్వకంగా అస్పష్టత ఇచ్చారని, వక్ఫ్ నిర్వచనాన్నే మార్చారని వారు ఆరోపించారు. వక్ఫ్‌పాలనను బలహీనం చేసేందుకు ప్రస్తుతం ఉన్న చట్టంలోని నిబంధనలు తొలగించారని, వక్ఫ్‌భూములను ఆక్రమించినవారికి రక్షణకల్పించేలా మార్పులుచేశారని ఆరోపించారు.

## మానవ అక్రమరవాణాపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిఎం నర్సింహా

**జిల్లేడు చౌదరిగూడ, మార్చి 28, ప్రభాతవార్త:**
పేదరికాన్ని అడ్డుపెట్టుకుని కొంతమందిలో ఆశలు చెలరేపి మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ఏపిఎం నర్సింహా అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలకేంద్రంలోని మహిళాసమాఖ్య భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవ అక్రమరవాణాపై మహిళలకు అవగాహన కల్పించారు. ఎవరైనా అక్రమరవాణాకు గురైతే టోల్ ఫ్రీ నెం: 1930,100,104,1098,181 నెంబర్లకు ఫోన్‌చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు రమేష్, దేవయ్య, స్వర్ణలత, స్వరూపలున్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న పుర్ర పెంటయ్య యాదవ్

**దుద్యాల్, మార్చి 28, ప్రభాతవార్త:**
ఇఫ్తార్‌విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని యాదవ హక్కుల పోరాటసమితి వికారాబాద్‌జిల్లా అధ్యక్షుడు పుర్ర పెంటయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం దుద్యాల మండలంలోని పోలేపల్లిలో రంజాన్ ఉపవాసదీక్షల సందర్భంగా ఆయన ఇఫ్తార్‌విందు ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లింలు రంజాన్‌మాసాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. కులమతాలకు అతీతంగా పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో చెన్నయ్య, మునావర్, జహంగీర్, కరీం,యూసుఫ్, నరేష్ గౌడ్, ముస్తాక్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు వరం కల్యాణలక్ష్మి

**షాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:**
ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరంవంటివని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం షాబాద్ మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో 35మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఆడపిల్లల పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు పడే కష్టాన్ని కళ్లారా చూసిన సిఎం రేవంత్‌రెడ్డి నిరుపేదలకు కళ్యాణలక్ష్మితో భరోసా ఇస్తున్నారన్నారు.

# ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ

**-జిల్లావ్యాప్తంగా పంపిణీకి సన్నాహాలు చేస్తున్న అధికార యంత్రాగం**

**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రభాతవార్త:**
ఉగాదిపండుగను పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యాన్ని అందించటానికి నిర్ణయించటంతో జిల్లా అధికారయంత్రాంగం దీనికిసంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధంచేస్తుంది. ఉగాదిపండుగ రోజున రేషన్‌షాపులద్వారా రేషన్‌కార్డు ఉన్న లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీచేయటానికి ఇప్పటికే అధికార యంత్రాంగం అప్రమత్తంచేసి రేషన్‌డీలర్లతో, గోడౌన్ల ఇన్‌చార్జిలతో, కాంట్రాక్టర్లతో సన్నబియ్యాను అందించటానికి రేషన్‌షాపులకు ముందుగానే సరఫరాచేయటానికి ఆధికారికంగా చర్యలు చేపట్టింది. వీరు ఇప్పటివరకు రేషన్‌షాపుల ద్వారా రేషన్‌కార్డు దారులు దొడ్డుబియ్యంను పొందటం జరుగుతోంది. అయితే ఇక ఉగాదిపండుగ నుంచి సన్నబియ్యంను పొందనున్నారు. రేషన్‌షాపులద్వారా రేషన్‌కార్డు (బిపిఎల్)వారికి అందించటంజరుగుతుంది. అయితే ఇకనుంచి దొడ్డుబియ్యంకు బదులుగా సన్నబియ్యంను ప్రభుత్వం పంపిణీచేయనుంది. దీనికి సంబంధించి జిల్లావ్యాప్తంగా అధికారయంత్రాంగం రేషన్‌షాపులద్వారా సన్నబియ్యంను పంపిణీ చేయటానికి అన్నీ సిద్ధంచేస్తుంది.

## సిఎం కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**నందిగామ, మార్చి 28, ప్రభాతవార్త:**
నందిగామ మండలకేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ రాజేశ్వర్ కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీచేశారు. మండలకేంద్రానికి చెందిన తుప్పుడు నరసమ్మ, పాత్లవత్ సుజాతలకు కళ్యాణలక్ష్మిచెక్కులు అందజేశారు.అంతకు ముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లెల్ల సుజాత, ఏకుల సుశీలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, కుమారస్వామిగౌడ్, చంద్రపాల్‌రెడ్డి, మాజీసర్పంచ్ కావలి కృష్ణ, నాయకులు బొమ్మగల్ల నర్సింలు, శివగల్ల సుమన్, కేశమోని రామచంద్రి, తడకల జంగయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతులమీదుగా చెక్కుల పంపిణీ

**మొయినాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:**
చేవెళ్ల ఎమ్మెల్యే చేతులమీదుగా కళ్యాణలక్ష్మి, షాదిముబారఖ్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణిచేశారు. శుక్రవారం మొయినాబాద్ మండల అభివృది కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యాక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి తహసీల్దార్ గౌతమ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఆయన మెత్తం కళ్యాణలక్ష్మి చెక్కులు60, షాదిముబారఖ్ చెక్కులు4, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు31 ఆయన చేతులమీదుగా పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ప్రజలకు ఆపద్బాంధవుడుగా ఎల్లవేలలా అండగా ఉంటుందని,ప్రతిపేదవాడి ఇంటికిపెద్దదిక్కులా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండగా ఉంటారని గుర్తుచేశారు, ఆకస్మికంగా అనారోగ్యం పాలయినవారు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్లవేళలా అండగా ఉంటుదని గుర్తుచేశారు, ఈకార్యక్రమంలో ముఖ్యనాయకులు షాబాద్ దర్శన్ టిపిసిసి రాష్ట్ర మెంబర్, సహకార సంఘం చైర్మెన్ మందాడి చెంద్రారెడ్డి, ఎమ్మార్వో గౌతమ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌కుమార్, మాజి ఎంపిటిసి పట్నం రాంరెడ్డి, మాజి ఎంపిటిసి బట్టుమల్లేష్, రంగారెడ్డి ఫిషర్‌మెన్ చైర్మెన్ నారాయణ, పూరం మహేందర్‌ముదిరాజ్, బాబు, గునుగూర్తి దేవ్‌కుమార్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా యాదిలాల్

**ఆమనగల్లు, మార్చి 28, ప్రభాతవార్త:**
ఆమనగల్లు బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా ప్రముఖ న్యాయవాది అండేకర్ యాదిలాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోషియేషన్‌సభ్యులు ప్రత్యేకంగా సమావేశమై యాదిలాల్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఆమనగల్లు కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసుకున్న ప్రత్యేక సమావేశంలో మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది లక్ష్మణశర్మ, ప్రస్తుత అధ్యక్షుడు మల్లెపల్లి జగన్‌ల సమక్షంలో నూతన అసోషియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా అండేకర్ యాదిలాల్, ఉపాధ్యక్షులుగా ఏ.రామకృష్ణ, ప్రధానకార్యదర్శిగా దుడ్డు ఆంజనేయులుయాదవ్, సంయుక్త కార్యదర్శిగా కొప్పు కృష్ణ, లైబ్రేరియన్‌గా వస్పుల మల్లేశ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు అండేకర్ యాదిలాల్ మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతానని అన్నారు. తన ఎంపికకు సహకరించిన న్యాయవాదులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణశర్మ, జగన్, మల్లేశ్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, కృష్ణయ్య, వెంకట్‌గౌడ్, మల్లేశ్, శ్రీను, మురళీ తదితరులు ఉన్నారు.

## నేడు ఆమనగల్లులో బిసి కమిషన్ పర్యటన

**ఆమనగల్లు, మార్చి 28, ప్రభాతవార్త:**
రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు శనివారం ఆమనగల్లు మండల కేంద్రంలో పర్యటించనున్నట్లు స్థానిక తహసీల్దార్ సిహెచ్.లలిత తెలిపారు. పట్టణంలోని శ్రీనివాసకాలనీలో పర్యటించి అక్కడ నివసిస్తున్న వీరముష్టి, వీరభద్రయ్య కులమువారితో వారు ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చిస్తారని ఆమె వివరించారు. వీరముష్టి, వీరభద్రయ్య కులమువారి జీవనవిధానం, స్థితిగతులపై అధ్యయనం చేస్తారని తహసీల్దార్ లలిత తెలిపారు.

## వక్ఫ్‌బోర్డు సవరణబిల్లును

**ఉపసంహరించుకోవాలని వినతి**



తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న మైనారిటీ నాయకులు

**జిల్లేడు చౌదరిగూడ, మార్చి 28, ప్రభాతవార్త:**
కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్‌బోర్డు సవరణబిల్లును ఉపసంహరించుకోవాలని జిల్లెడు చౌదరిగూడ మండల మైనారిటీ నాయకులు తహసీల్దారుకు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు వినతిపత్రాన్ని అందజేసినట్లు వారు పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల మజీద్‌కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పాఠశాలలు విద్యార్థులకు సౌకర్యంగా ఉండాలి




పాఠశాలలో టాయిలెట్‌బ్లాక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, మార్చి 28, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం టాయిలెట్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఇంటరైస్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో టీచర్లు, విద్యార్థుల కోసం టాయిలెట్ బ్లాక్‌ను నిర్మించారు. కృష్ణగిరి వాలఝపేట్ టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రాజెక్టును చేపట్టగా ఇంటరైస్ సంస్థ సిఎస్ఆర్ పథకం కింద ఇక్కడ టాయిలెట్ బ్లాక్‌ను ఏర్పాటు చేసింది. ఈమేరకు టాయిలెట్‌బ్లాక్ శిలాఫలకాన్ని విద్యార్థినులతో ఆవిష్కరించి ప్రారంభించారు. పాఠశాలల్లో సౌకర్యాలుకల్పించేందుకు ఇంటరైస్ సంస్థ కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, టీచర్లు, ఇంటరైస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి గిరిజనులు రుణపడి ఉంటారు

**షాద్‌నగర్, మార్చి 28, ప్రభాతవార్త:**
గిరిజనులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎనలేని చిత్తశుద్ధి ఉందని, గిరిజన ప్రజల మనోభావాలను అర్థంచేసుకొని గోరిబోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి షాద్‌నగర్ గిరిజనప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో గిరిజనరాష్ట్రనాయకుడు రఘునాయక్, రంగారెడ్డి జిల్లా గిరిజన ఆదివాసీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీనునాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్,ట్రైకాచైర్మన్ బెల్లయ్యనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకంచేశారు. ఈసందర్భంగా శ్రీనునాయక్‌మాట్లాడుతూ దేశంలో 14కోట్లమంది గోరిబోలిభాషనుమాట్లాడుతున్నారని, దేశంలో అత్యధికంగా హిందీతర్వాతగోరిబోలిని మాట్లాడుతున్నారని తెలిపారు. ఈభాషను అధికారికంగాప్రకటించాలని లిపిలేనిభాషనుగుర్తించాలని ఎంతోకాలంగా బెల్లయ్యనాయక్‌ఆధ్వర్యంలోఎంతోమందిగిరిజననాయకులు,ప్రజలుఅధికారులకు వినతిపత్రాలు అందజేసినట్లుగుర్తుచేశారు. కార్యక్రమంలో శక్రునాయక్,బాలునాయక్, మోహన్‌నాయక్,వేణునాయక్,ప్రేమ్‌నాయక్, గణేష్‌నాయక్,సుమన్‌నాయక్,సంతోష్‌నాయక్,శంకర్‌నాయక్, వినోద్‌నాయక్,సూర్యనాయక్,మల్లేష్‌నాయక్, పాల్గొన్నారు.